క్లుప్తంగా

బండి సంజయ్‌కు సన్మానం



గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

వేములవాడ: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్ర హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో ప్రారంభమైంది. వేములవాడకు చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేశ్, తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు శ్రీధర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ కృష్ణస్వామి సోమవారం గజమాలతో సత్కరించారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని వరదవెల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో రెండురోజులుగా జరుగుతున్న భక్తాంజనేయస్వామి విగ్రహ స్థిర ప్రతిష్ఠ ఉత్సవాలు సోమవారం ముగిశాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అర్చకులు సంకెపల్లి చంద్రమౌళి శర్మ, రత్నాకర్ శర్మ, వెంకన్న శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న యెల్ల బాల్‌రెడ్డి


ముస్తాబాద్: ఆరు గ్యారంటీ పథకాల ప్రారంభోత్సవానికి రానున్న కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఇప్పటికే ఉచిత బస్ ప్రయాణం అమలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, కొండం రాజిరెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేశ్, కరుణాకర్, కొంరయ్య, బాల్‌రెడ్డి తదితరులున్నారు.

రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్



వేములవాడరూరల్: గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. మొదటి విడతలో నియోజకవర్గానికి ఓ రైతు వేదికలో తొలి విడతగా ఎంపిక చేసి టీవీ, ఇతర సామగ్రిని ఏర్పాటు చేశారు. ఇందులో వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట రైతు వేదికను ఎంపిక చేసిన అధికారులు అందులో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భక్తులకు అన్నదానం



వేములవాడ : అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం సందర్భంగా సోమవారం రాజన్న ఆలయం వద్ద రెండువందల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతినెలా స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నూగూరి మహేశ్, రాచర్ల శ్రీనివాస్, శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్, రమేశ్,గొడిశెల రాజు, సంతోష్, రాజేశ్, ముదిగంటి ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో పంట ధ్వంసం

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో కోతుల దాడిలో వరిపంట ధ్వంసమైంది. గ్రామానికి చెందిన మోతె రాజిరెడ్డికి చెందిన 20 గుంటల వరిపొలం, మోకాళ్ల లచ్చిరెడ్డికి చెందిన ఎకరం పొలంలో పంట కోతుల దాడిలో ధ్వంసమైంది. గ్రామంలో కొన్ని రోజులుగా కోతుల బెడద ఎక్కువైందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

తీరనున్న సాగునీటి కష్టాలు



మాల్యాల పంపుహౌజ్ నుంచి పైపులైన్ ద్వారా రుద్రంగికి చేరిన గోదావరి జలాలు



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో రుద్రంగికి చేరిన గోదావరి జలాలు
- ఎండుతున్న పంటలకు జీవం
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

రుద్రంగి(వేములవాడ): గత వారం పది రోజులుగా వేసవి ఎండలు ముదరడంతో భూగర్భజలాలు అడుగంటి బావులు, బోర్లలో నీరు తగ్గుముఖం పట్టింది. దీంతో మండలంలో రైతులు సాగుచేసిన యాసంగి పంటలకు సాగు నీరందడం కష్టంగా మారింది. మండలకేంద్రంలోని నాగారం రిజర్వాయర్‌కు గోదావరి జలాలను తరలించే ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం కాలువకు మరమ్మతులు చేపట్టి వెంటనే చెరువులను గోదావరి జలాలతో నింపి పంటలకు సాగునీరందించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో మరమ్మతులకు నోచుకోని ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం కాలువకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో చకచకా మరమ్మతు పనులు చేపట్టారు. సోమవారం పనులు పూర్తయి మాల్యాల పంపు హౌజ్ నుంచి పైపులైన్ ద్వారా మండలకేంద్రానికి గోదావరి జలాలు చేరాయి. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో తమ పంటలకు ఢోకా లేకుండా సాగునీరు అందనుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

3,513 ఎకరాల్లో వరిసాగు

మండలకేంద్రంలో ఈ యాసంగి సీజన్‌లో 3,513 ఎకరాల్లో వరి సాగుచేశారు. రుద్రంగిలోని అచ్చయ్య కుంట చెరువుకు సుమారుగా 12 వందల ఎకరాల ఆయకట్టు, నాగారం రిజర్వాయర్‌కు సుమారుగా 15 వందల ఎకరాల ఆయకట్టు ఉంది. కాగా వరిపొలాలు ఇప్పుడు పొట్టదశలో ఉన్నాయి. వేసవి దృష్ట్యా వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. కాగా గోదావరి జలాలు రావడంతో అచ్చయ్యకుంట, నాగారం రిజర్వాయర్ ఆయకట్టుతో పాటు భూగర్భజలాలు పెరిగి రుద్రంగిలోని వేల ఎకరాల్లో పంటలకు జీవం పోసినట్లయింది.

చెరువులకు విడుదల చేశాం



మండలంలో రైతుల పంటలకు ఎండిపోకుండా కాలువకు మరమ్మతులు చేపట్టి సాగునీరందించాలని అధికారులను ఆదేశించాం. మరమ్మతు ప నులు పూర్తిచేయించి మండలకేంద్రానికి గోదావరి జలాలను తీసుకువచ్చాం. కాలువల ద్వారా రుద్రంగిలోని నాగారం రిజర్వాయర్, అచ్చయ్య కుంట చెరువులకు నీటిని విడుదల చేశాం.

– ఆది శ్రీనివాస్, ప్రభుత్వవిప్

'ఆది' చొరవతోనే



వేసవిలో సాగునీరందక ఎండుతున్న పంటలకు ఎ మ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్ర త్యేక చొరవ తీసుకున్నారు. కాలువకు మరమ్మతులు చేయించి మండలకేంద్రానికి గోదావరి జలాలు తీసుకువచ్చారు. ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. గోదావరి జలాలు రాకపోతే మండలంలోని పంటలు ఎండిపోయేవి.

– దేశవేని భూమేశ్, రైతు, రుద్రంగి

పంటలకు జీవం



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని నాగారం చెరువులకు గోదావరి జలాలు తరలించే కాలువకు మరమ్మతులు పూర్తి చేశాం. మండలానికి యాసంగి పంట పొలాలకు నీరందించేందుకు గోదావరి జలాలను విడుదల చేశాం. దీంతో మండలంలోని అన్నదాతల పంటలు ఎండిపోకుండా సాగునీరందుతుంది.

– సంతు ప్రకాశ్ రావు, ఈఈ, శ్రీపాద ఎల్లంపల్లి

ఎన్నికల హామీలు అమలు చేస్తాం



సిరిసిల్ల టౌన్: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేట: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



తంగళ్లపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు ప్రవీణ్ జే టోని

సిరిసిల్లటౌన్: ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్‌రెడ్డి వంద రోజుల్లోపు అమలు చేస్తామన్నారని.. ఇందులో ఒక్కో హామీ అమలవుతుందన్నారు. రూ.500లకే సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పీసీసీ కార్యవర్గ సభ్యుడు నాగుల సత్యనారాయణగౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వనిత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నర్సయ్య, వైద్య శివప్రసాద్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ చేతుల మీదుగా గృహజ్యోతి, గృహలక్ష్మి పథకాలను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నర్సింగం గౌడ్, లింగాల భూపతి, పొన్నాల తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేస్తుందని వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనుకయ్య అన్నారు. ప్రియాంకగాంధీ చేతులమీదుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తారన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పెంపు వంటి పథకాలను అమలుచేసినట్లు తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు పందిర్ల లింగంగౌడ్, బుగ్గ కృష్ణమూర్తి శర్మ, బాబు, రాజు, రాంరెడ్డి, ఇమామ్, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: పదేళ్ల పాలనలో ప్రజాసమస్యలు, ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వందరోజులైనా కాకముందే విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆ పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు పాపగారి రాజుగౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగిస్వామి, నాయకులు రాజు గౌ డ్, బాపురావు, శంకర్, రాజు, గౌరీశంకర్, యాదుల్లా, బాలకృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్, రాంచంద్రం, నరేశ్ రెడ్డి, విఠల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ అన్నారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్ అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. మండల ఉపాధ్యక్షుడు పని శివరామకష్ణ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు తుడుం రవీందర్ గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, దేవయ్య సీనియర్ నాయకులు కాంతయ్య లెంకల లక్ష్మణ్, భూక్య మదన్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



వేములవాడ: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: అఖిల భారత కిసాన్ మోర్చా, సీపీఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..ఢిల్లీలో రైతాంగ పోరాటాలు రెండేళ్లుగా కొనసాగుతున్నా వారి సమస్యలను కేంద్ర సర్కారు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నాయకులు కడారి రాములు, అజ్జ వేణు, సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి, కిషోర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడలో అఖిల భారత కిసాన్ మోర్చా, సీపీఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో పీఎం నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు మాట్లాడుతూ రైతులు పండించిన పంటపై 50 శాతం గిట్టుబాటు ధర పెంచాలని గతేడాది ఢిల్లీ పురవీధుల్లో దేశంలోని రైతులు పెద్దఎత్తున ధర్నాలు చేశారన్నారు. ప్రశ్నించే గొంతుకలపై మోదీ ప్రభుత్వం అరెస్టులు, కేసులు నమోదు చేస్తుందన్నారు. సీపీఐ నాయకులు పోశెట్టి, మల్లయ్య, శ్రీనివాస్, క్రాంతి, తదితరులున్నారు.

పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి

సిరిసిల్లటౌన్: తరుచూ పారిశుధ్య సమస్య తలెత్తుతున్న పెద్దబజారులో పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. సోమవారం ఆప్రాంతంలో మురుగు సమస్యను నేరుగా పరిశీలించి అక్కడి వ్యాపారులతో మాట్లాడారు. దుకాణాల ముందు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసి చెత్తను మున్సిపల్ వాహనాలకు అందించాలని, ఎక్కడ పడితే అక్కడ వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, మోచే సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

షబ్బీర్ అలీని కలిసిన ప్రవీణ్

గంభీరావుపేట: ప్రభుత్వ ముఖ్య సలహాదారు షబ్బీర్ అలీని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ కూడెల్లి ప్రవీణ్‌కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రవీణ్ తెలిపారు. మహ్మద్ అహ్మద్, చంద్రం, లక్ష్మణ్ ఉన్నారు.

ఎంపీపీకి అభినందన

బోయినపల్లి: అవిశ్వాసం నెగ్గిన అనంతరం సోమవారం తొలిసారి మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్‌ను ఎంపీడీవో బీమా జయశీల ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఎంపీటీసీలు శ్రీనివాస్, అక్కెనపెల్లి ఉపేందర్, నాయకులు సంబ లక్ష్మీరాజం, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రవీందర్, ఆరిఫ్, గడ్డం శ్రీనివాస్ తదితరులున్నారు.

వృద్ధులకు అన్నదానం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని వృద్ధుల డే కేర్ కేంద్రంలో సోమవారం చేయూత మిత్ర ఫౌండేషన్ సభ్యులు అన్నదానం చేశారు. ఫౌండేషన్ సభ్యులు దూస శ్రీనివాస్, ఆంజనేయులు, సాధు సాయిరెడ్డి, శ్రీధర్, సిద్ధిరాములు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విరాళం అందజేత

ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో కిటికీలు, వెంటిలెటర్లకు జాలీలు పెట్టించేందుకు కొండాపూర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్వాడి గంగరాజు సోమవారం రూ. 10వేలు విరాళంగా అందించారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ కనమెని నిరంజన్‌రెడ్డి, రాజం, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలం కొలనూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి మామిండ్ల బాబు రూ.10,116 అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తనవంతుగా విరాళంగా నగదు అందించినట్లు బాబు పేర్కొన్నారు

రోడ్డు ప్రమాదంలో ఏఈకి గాయాలు

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పంచాయతీరాజ్ ఏఈ అంజయ్యకు గాయాలయ్యాయి. విధుల్లో భాగంగా ఏఈ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా సుద్దాల శివారులో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఎడమ చేయి, కాలికి గాయమైంది. దీంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

మరో ఘటనలో యువకుడికి..

ముస్తాబాద్(సిరిసిల్ల): మండలంలోని కొండాపూర్‌కు చెందిన సర్దాని అజయ్‌కుమార్ (25) సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ముస్తాబాద్ నుంచి కొండాపూర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రాంరెడ్డిపల్లె శివారులో వాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయాలుకాగా చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

పాముకాటుతో ఆవు మృతి

గంభీరావుపేట(సిరిసిల్ల): మండలంలోని ముస్తఫానగర్‌కు చెందిన కొక్కు వెంకటికి చెందిన పాడి ఆవు పాముకాటుతో మృతిచెందింది. పాడిపైనే ఆధారపడి జీవించే తమకు తీరని నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్‌ఎస్ నాయకుడు బండ రమేశ్ కోరారు.

ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడిగా శ్రీనివాస్

బోయినపల్లి: మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడిగా తడగొండ గ్రామ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు సంబ బుచ్చమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, స్తంభంపల్లి, జగ్గారావుపల్లి, కొదురుపాక, బోయినపల్లి, తడగొండ ఎంపీటీసీలు ఉపేందర్, కొంకటి శిరీష, బాలగోని గౌతమి, సంబ బుచ్చమ్మ, శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలి

ముస్తాబాద్: విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని సైకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ అన్నారు. మండలంలోని ఆవునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్షలపై అవగాహన కల్పించారు. ఒత్తిడిని అధిగమించి ఆత్మస్థైర్యంతో చదవాలన్నారు. హెచ్‌ఎం మద్దికుంట లక్ష్మణ్, వైద్యాధికారి గీతాంజలి, ఏఎన్‌ఎంలు రాజశ్రీ, నిర్మల, సూపర్‌వైజర్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేపలు మృత్యువాత



ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్ది మోత్కుల కుంటలో చేపలు మృత్యువాత పడ్డాయి. చేపలతోపాటు చెరువులో ఉండే కొంగలు, బాతులు సైతం మృతిచెందాయి. గుర్తు తెలియని దుండగులు చెరువులు విషం ప్రయోగం చేయడం ద్వారానే చేపలు మృతి చెందాయని మత్స్యకార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యశాఖ అధికారులకు సమాచారం అందించామని ముదిరాజ్ సంఘం నాయకుడు శ్రీకాంత్ తెలిపారు. కార్మికులను ఆదుకోవాలని వారు కోరారు.

ఎల్లారెడ్డిపేట కార్యదర్శిపై ఎస్సీ, ఎస్టీ కేసు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవరాజుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు. ఎల్లారెడ్డిపేటకు చెందిన కోనేటి పోచయ్యకు ఏడుగురు సంతానం. పోచయ్య ఆస్తి ఏడుగురికి చెందాల్సి ఉండగా పంచాయతీ రికార్డులలో కార్యదర్శి ఆరుగురికే చెందుతున్నట్లు నమోదు చేయడంపై పోచయ్య కొడుకు కోనేటి ఎల్లయ్య అభ్యంతరాలు తెలిపాడు. ఈ వివాదం హై కోర్టుకు చేరగా..పంచాయతీ కార్యదర్శి దేవరాజు ఆరుగురికే ఆస్తి చెందుతుందని తప్పుడు నివేదిక సమర్పించాడని ఎల్లారెడ్డిపేట పోలీసులకు ఎల్లయ్య శనివారం ఫిర్యాదు చేశాడు. దీంతో దేవరాజుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



ఎల్లారెడ్డిపేట: విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందిస్తున్న నాయకులు



ముస్తాబాద్: ఆవునూర్‌లో..

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక అన్నారు. మండంలోని పలు గ్రామాల్లోని పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కేటీఆర్ పంపించిన పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులను పంపిణీ చేశారు. సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ గీతాంజలి, పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: పదో తరగతి విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ పరీక్షా సామగ్రి సమకూర్చారు. మండలంలోని 14 ఉన్నత పాఠశాలల్లో 478 మంది పది విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో బీఆర్‌ఎస్ నాయకులు పరీక్షా సామగ్రి అందజేశారు. సెస్ మండల డైరెక్టర్ నారాయణరావు, బీఆర్‌ఎస్ మండల, పట్టణశాఖ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, వెంకటి యాదవ్, నాగరాజుగౌడ్, రాజారాం, రాజిరెడ్డి, దయాకర్ రావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి : మండలకేంద్రంలో మోడల్ స్కూల్, హైస్కూల్ విద్యార్థులకు గిఫ్ట్ మై ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరీక్షా సామగ్రిని జెడ్పీటీసీ గుగులోత్ కళావతి విద్యార్థులకు అందించారు. హెచ్‌ఎం శ్రీ నివాస్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎంపీటీసీ అరుణ్ కుమార్, నాయకులు దినకర్, రవి పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఆవునూర్ జెడ్పీ పాఠశాల విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరీక్ష ప్యాడ్లు, అందించినట్లు సింగిల్‌విండో డైరెక్టర్ సతీశ్ చందర్‌రావు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు విశ్వనాథ్, రఘు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందిస్తున్న కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట: కొద్ది రోజుల క్రితం ఎల్లారెడ్డిపేటకు చెందిన శ్రీగాధ భాస్కర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో బాల్కనీపై నుంచి పడి తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. భాస్కర్ వైద్యఖర్చుల కోసం సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి రూ.4వేలు ఆర్థిక సాయం చేశారు. హసన్, భాస్కర్ తదితరులు ఉన్నారు.





నాడు పచ్చగా.. నేడు కళావిహీనంగా..

వేములవాడఅర్బన్: వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రాజన్నను దర్శించుకున్న భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. గుట్టపై ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో గడుపుతారు. వర్షాకాలంలో గుట్ట పచ్చని చెట్లతో కనువిందు చేయగా వేసవి ఎండలు ప్రారంభం కావడంతో చెట్లు ఎండిపోయి కళా విహీనంగా కనిపిస్తోంది.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



కోనరావుపేట: వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ విజయం సాధిస్తే బడా పహాడ్ (పెద్దగుట్ట) దర్గాకు పాదయాత్రగా చేరి మొక్కులు చెల్లించుకుంటామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నిజామాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వంగపెల్లి శోభన్‌బాబు ఎన్నికల ముందు మొక్కుకున్నారు. ఎన్నికల్లో ఆయన గెలుపొందడంతో సోమవారం మొక్కును తీర్చుకునేందుకు బావుసాయిపేట నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈనెల 29వరకు నిజామాబాద్ జిల్లాలోని బడా పహాడ్ (పెద్దగుట్ట) దర్గాకు చేరుకొని మొక్కులు చెల్లిస్తామని తెలిపారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, డీసీసీ నాయకులు బైరగోని నందుగౌడ్, కచ్చకాయల ఎల్లయ్య, బానోత్ నరేశ్, గడిపెల్లి ఎల్లయ్య, బైరగోని శ్రీనివాస్ హాజరయ్యారు.